క్లుప్తంగా

జొన్న కొనుగోలు పరిమితి పెంచాలి



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న విట్టాపూర్ రైతులు

భైంసాటౌన్: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో జొన్నల కొనుగోలు పరిమితిని పెంచాలని కుంటాల మండలం విట్టాపూర్‌కు చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే రామారావుపటేల్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. యాసంగిలో సాగుచేసిన జొన్న పంట ఎకరాకు 15 క్వింటాళ్ల వరకు వస్తోందని, అయితే, కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల కారణంగా దిగుబడులు పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. వచ్చిన దిగుబడులు పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన్ను కోరారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు

సోన్: మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. జిల్లాకేంద్రంలో పార్టీ జిల్లా సమన్వయకర్త రామ్‌కిషన్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఇందులో వెంకాయి సాయరెడ్డి, సోన్న సతీశ్, నర్సారెడ్డి, రవిరెడ్డి, గంగారెడ్డి, నరేశ్, మహేశ్, ముత్యం, లింగన్న, దాసరి గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

కడెం: హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇటీవల నిర్మల్‌లో జరిగిన సభలో రాముడు చిన నాన్నా, సీతా చిన్నమ్మ అంటూ, అలాగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను ముళ్లపంది అని వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు సత్తెన్న, రమణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఓటేసిన ఉపాధ్యాయులు



సిరాచుక్క చూపిస్తున్న ఉపాధ్యాయులు

కుంటాల: లోకసభ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకుందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. మంగళవారం భైంసా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంఈవో ముత్యం

కుంటాల: వేసవికాలంలో ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని ఎంఈవో ముత్యం పేర్కొన్నారు. మండలంలోని ఓలా బస్టాండ్ ఆవరణలో శ్రీ వాసర సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. 13 ఏళ్ల నుంచి చలివేంద్రాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకుడు లోలం గజానంద్‌ను గ్రామస్తులు అభినందించారు. ఏఎస్సై దేవ్‌రావు, ప్రిన్సిపాల్ లోలం గజానంద్, సదాశివ్ పటేల్, హైమద్ పాషా, ఎగ్గం నర్సింలు, గణేశ్, సోఫిఅహ్మద్, విఠల్, సాయన్న పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు నీరందేనా!

- ఉత్తదైనా మన్మద్ ఎత్తిపోత పథకం
- ఆనవాళ్లు కోల్పోయిన కాలువలు
- చెక్‌డ్యాంలు నిర్మిస్తే వినియోగంలోకి..

లోకేశ్వరం: బీడు భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలు నిర్మించే లక్ష్యాన్ని పెట్టుకుంది. నిర్వహణ లోపంతో ఎత్తిపోతలు వృథాగా మారడంతో భూములు బీళ్లుగా మారుతున్నాయి. మండలంలోని మన్మద్ శివారులో 2012లో అప్పటి ప్రభుత్వం రూ.8.50 కోట్లు వెచ్చించి సుద్దవాగును ఆనుకుని ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. రెండు 45 హెచ్‌పీల, రెండు 110 హెచ్‌పీల సామర్థ్యం గల నాలుగు మోటార్లు బిగించింది. రైతులకు నీరందించేందుకుగాను ఎత్తిపోతల పథకానికి రెండు ప్రధాన కాలువలు నిర్మించింది. పథకం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రెండేళ్లుగా నిరుపయోగంగా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పథకం కింద 900 ఎకరాల్లో నీరందించేందుకు అధికారులు నిర్ణయించారు.

నిర్వహణ లోపమే..

పథకం ప్రారంభంలో ఎనిమిదేళ్లు మాత్రమే బీడు భూములకు నీరందించి పంటలను సస్యశ్యామలం చేశారు. పథకం నిర్వహణ లోపంతో రైతులకు శాపంగా మారింది. రైతులకు నీరందించే ప్రధాన కాలువలు, పిచ్చిమొక్కలతో మొలచి ఆనవాళ్లు లేకుండా దర్శనమిస్తున్నాయి. ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ ముందు సుద్దవాగుపై చెక్‌డ్యాం నిర్మించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. చెక్‌డ్యాం నిర్మిస్తే భూగర్భజలాలు పెరగడమే కాకుండా ఖరీఫ్‌లో తమ పంటలకు మేలు చేకూరుతుందని రైతులు పేర్కొంటున్నారు. గడెన్నవాగు ఉధృతికి ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌లోకి నీరు చేరడంతో మోటార్లు, విద్యుత్ లైన్ వైర్లు పాడైపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.



పూర్తిగా చెడిపోయిన వాల్

మరమ్మతు చేయండి

ఎత్తిపోతల పథకానికి నీరందించేందుకు ప్రారంభంలో మోటార్లు బిగించారు. ప్రారంభంలో కొంత మేరకు సాగునీరందించారు. మోటార్లు పూర్తిగా కాలిపోవడంతో ఇటు అధికారులు, అటు నాయకులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. మోటార్లకు మరమ్మతు చేట్టి సాగునీరందించాలని రైతులు కోరుతున్నారు.



కాలిపోయిన మన్మద్ ఎత్తిపోతల పథకం మోటారు

మోటార్లు కాలిపోయాయి



ఎత్తిపోతల పథకానికి బిగించిన మోటార్లు కాలిపోయాయి. పథకం నిర్మించినా ప్రయోజనం లేదు. కోట్ల రూపాయిల ప్రజాధనం ఖర్చుచేసినా ఫలితం లేకపోయింది. ఆయకట్టు రైతుల ప్రయోజనం కోసం నిర్మించిన ఎత్తిపోతల పథకం ఆశయం నీరుగారిపోయింది.

శంకర్‌గౌడ్, రైతు, మన్మద్

చెక్‌డ్యాం నిర్మించాలి



చెక్‌డ్యాం నిర్మిస్తే ఎత్తిపథకం పని చేయడమేకాకుండా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. అధికారులు ఈ పథకం పునరుద్ధరించేటట్లు చర్యలు చేపట్టాలి. ఈ పథకాన్ని వినియోగంలోకి తీసుకువస్తే రైతులకు మేలు జరుగుతుంది. అధికారులు స్పందించి పథకం పని చేసేటట్లు చూడాలి.

– రాజలింగం, మన్మద్ ఎత్తిపోతల పథకం చెర్మన్

మరమ్మతు చేపడుతాం

మన్మద్ ఎత్తిపోతల పథకం మోటార్లు కాలిపోయాయని సమాచారం అందింది. ఈవిషయమై ఉన్నతాధికారులకు నివేదించాం. లీకేజీల వద్ద మరమ్మతు చేపడుతాం. నిధులు మంజూరు కాగానే వెంటనే మోటార్ల మరమ్మతు చేపడుతాం. ఎత్తిపోతల పథకానికి నీరందించేలా చెక్‌డ్యాం నిర్మించేందుకు కృషి చేస్తాం.

– అనిల్, టీఎస్‌ఐడీసీ, డీఈ

సక్కును గెలిపించాలని ప్రచారం



తర్లపాడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుక్యా జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని తర్లపాడ్, పాతఎల్లాపూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి సక్కుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభ్యర్థి గెలుపు కోసం పార్టీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. నాయకులు మోహిద్, రామునాయక్, రాజగంగన్న, శ్రీనివాస్, ప్రదీప్, సుమన్, రాజు, మురళి, శ్రీకాంత్, పెద్ది నర్సయ్య, మహేందర్, రాజేష్, నారాయణ, దేవన్న, గోపి ఉన్నారు.

కుంటాల: మండలంలో ఓలా పంచాయతీ పరిధి రాజాపూర్ తండాలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి మంగళవారం ప్రచారం నిర్వహించారు. బోగ లక్ష్మణ్, సంతోష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

పెంబి: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని మందపల్లిలో పాతచెరువు వద్ద పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్ద మంగళవారం ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, నాయకులు సుధాకర్, గోవింద్, విలాస్, శంకర్, పూర్ణచందర్‌గౌడ్, నరేందర్ తదితరులు ఉన్నారు.

మత్స్యకారులకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న గంగపుత్ర సంఘ సభ్యులు

దస్తురాబాద్: గోదావరి నదిలో చేపల వేట కోసం మత్స్యకారులకు పోలీసులు రక్షణ కల్పించాలని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాజన్న కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరిలో చేపల వేటపై మండల కేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులకు 8 ఏళ్ల క్రితం బుట్టాపూర్ పంచాయతీలోని రాంపూర్‌కు చెందిన సంఘం సభ్యుల మధ్య ఘర్షణ తలెత్తిందన్నారు. కోర్టు అనుమతితో రాంపూర్ గంగపుత్ర సంఘం సభ్యులు చేపల వేట సాగిస్తున్నారని తెలిపారు. గోదావరిలో చేపల వేటకు దస్తూరాబాద్ గంగపుత్ర సంఘం వారికి అనుమతితోపాటు పోలీసులు రక్షణ కల్పించాలని ఇచ్చిన హైకోర్టు ఉత్తర్వుల కాపీని స్థానిక పోలీసు స్టేషన్‌లో అందించామన్నారు. సంఘం సభ్యులు ప్రవీణ్, గంగన్న, రాజన్న, రాకేశ్, నరేశ్, తదితరులు ఉన్నారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యం



మాట్లాడుతున్న జంగుబాబు

ఖానాపూర్: బీఎస్పీతోనే బహుజన రాజ్యం సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మేస్రం జంగుబాబు అన్నారు. పట్టణంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేలా, హక్కులు రక్షించుకునేలా బీఎస్పీ పార్టీని గెలిపించాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి జగన్‌మోహన్, మహిళా కన్వీనర్ లక్ష్మియాదవ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు రాజేశ్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



పెంబిలో మాట్లాడుతున్న గోడం నగేశ్



తానూరు: కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెంబి: ప్రధాని మోదీ హయాంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. మండల కేంద్రంతోపాటు నాగాపూర్ గ్రామంలో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ హయాంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు మరిచిందన్నారు. అనంతరం నాగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బోసు శ్రీనివాస్ బీజేపీలో చేరారు. బీజేపి మండల అధ్యక్షుడు వెంకటేశ్ ఉన్నారు.

ఖానాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండో స్థానం కోసం ఆరాటపడుతున్నాయని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని శాంతినగర్ చౌరస్తాలో బీజేపీ కార్నర్ మీటింగ్‌కు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ 12 స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. అంతకముందు గోసంపల్లె గ్రామంలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

కడెం: బీజేపీతో దేశాభివృద్ధి సాధ్యమని పార్టీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు కన్నాపూర్, కొత్త మద్దిపడగ గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం చేశారు. వడ్ల కల్లం వద్ద రైతులు, లింగాపూర్‌లో వారసంతలో ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తానూరు: బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ పేర్కొన్నారు. మండలంలోని ఎల్వి, హంగిర్గా, జౌలా(బి) గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కేంద్ర పథకాలను వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ధర్మారం గ్రామంలో బీజేపీ మండల నాయకుడు అడ్వాల రమేశ్ ప్రచారం నిర్వహించారు. కేంద్రం పథకాలను ఉపాధి కూలీలకు వివరించారు. ముత్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని టెంబుర్ని గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అర్జున్ ఠాకూర్, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, నరేశ్, నారాయణ, రమేశ్, ప్రవీణ్ శంకర్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: గడ్‌చాందలో బీజేపీ మహిళ కార్యర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. బీజేపీ నాయకులు ఉన్నారు.

కుంటాల: కేంద్ర ప్రభుత్వం నిధులతోనే పంచాయతీల అభివృద్ధి చెందాయని బీజేపీ మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య పేర్కొన్నారు. విఠాపూర్, లింబా(కే), పెంచికల్‌పాడ్ గ్రామాల్లో కేంద్ర పథకాలపై మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి నగేశ్ గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య పాల్గొన్నారు.

మామడ: బీజేపీ ఎంపీ అభ్యర్థిగా గోడం నగేశ్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. పొన్కల్ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు సత్యనారాయణగౌడ్, శ్రావణ్‌రెడ్డి, కోంద్ర రాజారెడ్డి పాల్గొన్నారు.

సోన్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గంజాల్, సంగంపేట, న్యూబొప్పారం గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. సత్యనారాయణగౌడ్, రావుల రాంనాథ్, సరికెల గంగన్న, హరీశ్‌రెడ్డి ఉన్నారు.

సారంగపూర్: జౌళి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు చంద్రప్రకాశ్‌గౌడ్, మంతెన గంగారెడ్డి, రాంశంకర్‌రెడ్డి ఉన్నారు.

ఆత్రం సుగుణను గెలిపించాలి



సోన్: కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



లక్ష్మణచాంద: కూలీలతో మాట్లాడుతున్న శ్రీహరిరావు



నిర్మల్‌చైన్‌గేట్: కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు బీఆర్‌ఎస్ నాయకులు

సోన్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని బ్రహ్మణ సంఘ భవనంలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సమష్టిగా పనిచేసి ఆత్రం సుగుణను గెలిపించుకోవాలన్నారు. ఇంటింటా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను వివరించాలన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్‌లో చేరిగా ఇంద్రకరణ్‌రెడ్డి వారికి కండువాలు కప్పారు. అంతకుముందు ఇటీవల మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్ తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వినోద్‌కుమార్, ధర్మాజీ రాజేందర్, ముడుసు సత్యనారయణ, పాకాల రాంచందర్, ఆత్మ మాజీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

- ఆత్రం సుగుణ గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు, న్యాయవాది అల్లూరి కృష్ణవేణి కోరారు. సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారం గ్రామాల్లో ఉపాధి కూలీలతో మాట్లాడి సుగుణకు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డు లస్మన్న, మండల ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, గంగాధర్, దశరథ్, మోహన్, నర్సయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమన్యాయం

నిర్మల్‌చైన్‌గేట్: కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్మల్ మండలం రత్నపూర్‌కాండ్లికి చెందిన కొండ్రు రాంరెడ్డి, పర్స నరేశ్, దండు మోహన్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు వారికి కండువాలు కప్పారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల నాయకులు న్యాయవాది పి.రమేశ్, కొట్టే శేఖర్ పాల్గొన్నారు.

కడెం: మండలంలోని కొండుకూర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి ఆత్రం సుగుణకు ఓటేయాలని కోరారు. మండల అధ్యక్షుడు మల్లేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ వైస్ ఎంపీపీ సంతోశ్‌రెడ్డి, శ్రీనివాస్, భూమన్న, సంపత్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: ఎన్నికల హామీలు అమలు చేస్తామని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంతోపాటు చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతు భరోసా కింద ఐదెకరాలకు పైగా ఉన్న రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మండల అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు అట్ల రవీందర్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, రవి, లింగారెడ్డి, భీమన్న, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని 7వ వార్డుతోపాటు 12వ వార్డుల్లో నాయకులు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం మాట్లాడుతూ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలన్నారు. రమేశ్, కిశోర్ నాయక్, లోకిని జూని ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్, ద్యాగవాడ, చింతకుంటవాడ, శాంతినగర్ కాలనీల్లో మంగళవారం గడపగడపకూ తిరుగుతూ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని అభ్యర్థించారు. పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్నూ, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, కౌన్సిలర్లు పూదరి రాజేశ్వర్, విజయలక్ష్మి పోశెట్టి, ముజాయిద్ చౌస్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని రాంపూర్ మాజీ సర్పంచ్ గోవింద్‌రెడ్డి కోరారు. రాంపూర్‌లో మంగళవారం ఉపాధి కూలీలతో మాట్లాడారు. పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించారు. పర్స గోవర్ధన్, నవీన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: దేశంలో ప్రజాస్వామ్యం, సామరస్యం కోసం కృషి చేయాలని భారత్ జూడో టీపీజేఏసీ నాయకుడు కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరఫున కుంటాలలో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. సీపీఐ నాయకులు ఎస్‌ఎన్ రెడ్డి, బొర్రన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రాం లక్ష్మణ్ పాల్గొన్నారు

నిర్మల్‌చైన్‌గేట్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మాదిగలంతా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మోతే బారికరావు కోరారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని దివ్యాంగుల సంఘ భవన ఆవరణలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎస్సీల వర్గీకరణ చేస్తామని చెబుతూ మాదిగలను మోసం చేస్తున్న బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకొని దళిత బస్తీ, దళిత బంధు లాంటి పథకాలు అందించకుండా మోసం చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడించేలా మాదిగలంతా ఏకం కావాలన్నారు. సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకుడు లింగన్న, జిల్లా అధ్యక్షుడు దమ్మ మహేశ్, జేఏసీ జిల్లా ఇన్‌చార్జి సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాందాస్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మనోజ్, ప్రసన్నకుమార్, గంగన్న పాల్గొన్నారు.

పాఠశాల పనుల పరిశీలన



పరిశీలిస్తున్న ఏఈ భార్గవ్

భైంసారూరల్: మండలంలోని చింతల్‌బోరి ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ఏఈ భార్గవ్ మంగళవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తిచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, ఉపాధ్యాయులు ఎస్.కృష్ణ తదితరులు ఉన్నారు.

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

కడెం: మతోన్మాద బీజేపీని ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సీపీఐ బలపరుస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

భైంసాటౌన్: పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఈదురుగాలులు ప్రారంభం కావడంతో విద్యుత్ అధికారులు ముందస్తు జాగ్రత్తగా సరఫరా నిలిపేశారు. ఈదురుగాలులు భారీగా వీయడంతో దాదాపు మూడుగంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపేశారు. అనంతరం రాత్రి 8 గంటల ప్రాంతంలో తిరిగి సరఫరా పునరుద్ధరించారు.

నేడు కాంగ్రెస్ సమావేశం

లోకేశ్వరం: మండలకేంద్రంలోని లక్ష్మీకల్యాణ మండపంలో బుధవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కేంద్రమాజీ మంత్రి వేణుగోపాలచారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నారాయణ్‌రావుపటేల్, విఠల్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.